


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 221 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం - 12 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## తిరుపతి జూపార్క్ రోడ్ లో చిరుత కలకలం



సైన్స్ సెంటర్ వద్ద వ్యక్తిపై దాడి

తిరుపతిలో ఓ వ్యక్తిపై చిరుతపులి దాడి

తీవ్రంగా గాయపడిన వ్యక్తి

తిరుపతి : ఆధ్యాత్మిక నగరం తిరుపతి శేషాచలం అడవులను ఆనుకుని ఉంటుందన్న సంగతి తెలిసిందే. తిరుపతి-తిరుమల కొండలపై వన్యప్రాణి సంచారం ఎక్కువగా ఉంటుంది. పలుసార్లు వన్య ప్రాణులు తిరుపతిలో జనావాసాల్లోకి వచ్చిన సంఘటనలు జరిగాయి. తాజాగా, తిరుపతిలోని జూపార్క్ రోడ్ లో చిరుతపులి కలకలం రేగింది. ఇక్కడి సైన్స్ సెంటర్ వద్ద చిరుతపులి ఓ వ్యక్తిపై దాడి చేసింది. ఆ వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. చిరుత బారినపడిన వ్యక్తిని టీటీడీ ఉద్యోగి మునికుమార్ గా గుర్తించారు. అతడు బైక్ పై వెళుతుండగా చిరుత దాడి చేసినట్టు తెలిసింది.

## నా ఉద్దేశం అదికాదు.. తప్పుగా అనుకోవద్దు



2

హైదరాబాద్, జనవరి 11: హీరో వెంకటేష్ నటించిన "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా ఈవెంట్‌లో భాగంగా ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. "సంక్రాంతి పండుగకు ఆంధ్రాలా తెలంగాణలో వైబ్ ఉండదు. తెల్ల కల్లు, మటన్ మాంసం మీద వైబ్స్ ఉంటాయి" అంటూ బడా నిర్మాత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీంతో దిల్ రాజు తెలంగాణ వాళ్లను అవమానించేలా మాట్లాడారంటూ పలువురు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాను చేసిన వ్యాఖ్యలపై దిల్‌రాజు స్పందిస్తూ..

## రాష్ట్ర గవర్నర్ పై మరోసారి విమర్శలు గుప్పించిన స్టాలిన్



2

గవర్నర్ తీరు చిన్నపిల్లల చేష్టల మాదిరి ఉందన్న స్టాలిన్

అసెంబ్లీకి వచ్చినా ప్రసంగించకుండా వెళ్లిపోయారని విమర్శ

రాజ్యాంగం ప్రకారం గవర్నర్ బాధ్యతలను నిర్వహించలేకపోతున్నారని వ్యాఖ్య

## గ్రీన్ కో ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు..



- రాష్ట్రంలో గ్రీన్ కో ప్రాజెక్టు కోసం రూ.30 వేల కోట్లు పెట్టుబడులు
- ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టారని పవన్ వెల్లడించారు.
- భవిష్యత్తులో ఇదో గొప్ప పర్యాటక ప్రాంతం అవుతుందని పవన్ ఆశాభావం వ్యక్తం

కర్నూలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రీన్ కో ప్రాజెక్టు కోసం రూ.30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టారని, ఇంకా పెడుతూనే ఉన్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మిగతా..2లో

## గ్రీన్ ఎనర్జీ రూపంలో
# ఏపీకి రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు


- రాష్ట్రానికి రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ రూపంలో రానున్నాయని
- ఒక్కో కేంద్రం రూ.130కోట్ల పెట్టుబడి పెడుతున్నారని చెప్పారు.
- ఈ గడ్డి పెంచటానికి ఎకరాకు రూ.30వేల కౌలు రైతులకు రిలయన్స్ చెల్లిస్తుందన్నారు.
- ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చాక యూనిట్ మొత్తం ఇంటి యజమానికి అప్పగిస్తాం.



వివరాలు 2లో..

అమరావతి: రాష్ట్రానికి రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ రూపంలో రానున్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ తయారవుతుందని అన్నారు. మిగిలిన ప్రాంతాల్లో తయారయ్యే సౌర, పవన, పంపడ్ స్టోరేజ్ విద్యుత్‌ను పూడిమాడకకు తెస్తే వాటి ద్వారా హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని చెప్పారు. ఉత్పత్తయ్యే హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ(శనివారం) మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని దీంతో ఎగుమతులు పెరిగి మనకు లాభం వస్తుందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని తెలిపారు. ఎన్టీపీసీలో బొగ్గు మండించటం ద్వారా వచ్చే కార్బన్ డైయాక్సైడ్‌ని

## చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం



2

- పోలవరం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదన్న నిమ్మల
- పోలవరం ప్రాజెక్ట్ ను వైసీపీ ప్రభుత్వం 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శ
- డయాఫ్రమ్ వాల్ ను ధ్వంసం చేసిందని మండిపాటు

అమరావతి : పోలవరం ప్రాజెక్ట్ ను రాజీవ్ ప్రతాప్ రూఢీ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యుల బృందం నేడు సందర్శించింది. వారితో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పోలవరంను 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని విమ ర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మిగతా..2లో

## కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్న కేటీఆర్

- యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంపై దాడి ఘటనను ఖండించిన కేటీఆర్
- ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు కాంగ్రెస్‌కు అలవాటు అని విమర్శ



హైదరాబాద్ : పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అరాచకాలకు చిరునామాగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఈ ఘటనను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని... అక్కడ్నించి ఆ పార్టీ నేతలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. భువనగిరి కార్యాలయంపై దాడి ఘటన అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యాలయంపై దాడులు చేసిన వారితో పాటు వారి వెనుక ఉన్న నేతలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల 27న తెలంగాణ పర్యటనకు వస్తున్న రాహుల్, ఖర్గే

'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో పాల్గొననున్న కాంగ్రెస్ అగ్ర నేతలు

రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందంటూ కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు



2

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ ఈ నెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా ప్రకటించింది.

## ప్రాజెక్టును సందర్శించిన పవన్ కల్యాణ్

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో గ్రీన్ కో సోలార్ పార్క్

తొలుత ఏరియల్ వ్యూ... తర్వాత రోడ్డు మార్గం ద్వారా పరిశీలన



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పర్యటించారు. ఇక్కడి గ్రీన్ కో సోలార్ పార్క్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టు సైట్ లను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. ఏరియల్ వ్యూ అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ, మొత్తం 2,800 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, ఇంత భారీ ప్రాజెక్టును మన రాష్ట్రంలో నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇటువంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరెక్కడా లేదని వెల్లడించారు. సోలార్ పవర్ రంగంలో గ్రీన్ కో కంపెనీకి అంతర్జాతీయస్థాయిలో మంచి పేరుందని తెలిపారు. గ్రీన్ కో మన దేశంలో లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతోందని, అందులో భాగంగా మన రాష్ట్రంలో రూ.35 వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని వివరించారు. గ్రీన్ కో సోలార్ పవర్ కంపెనీ ద్వారా లక్షల మందికి ఉపాధి లభిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా, ఈ ప్రాజెక్టు భూమి విషయంలో రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం ఏర్పడిందని తెలిపారు. ఈ వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరామని వెల్లడించారు. భవిష్యత్తులో గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం కానుందని పవన్ వ్యాఖ్యానించారు.



## భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరు : ఎమ్మెల్సీ కవిత

- కాంగ్రెస్ నాయకులు ఇలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడడం దుర్మార్గమని స్పష్టం
- కాంగ్రెస్ పార్టీ తన యువజన విభాగాన్ని గూండాల విభాగంగా తీర్చిదిద్దుతోందని మండిపడ్డారు.
- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.



2లో

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రోద్భలంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడడం దుర్మార్గమని స్పష్టం చేశారు. భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరని తేల్చిచెప్పారు. ఈ దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. రాహుల్ గాంధీ వల్లించే మొహబ్బత్ కి దుకాన్ ఒక బూటకమని తేటతెల్లమైందని, అది విద్వేషం, హింసను ప్రేరేపించే దుకాణమని ధ్వజమెత్తారు. ఇలాంటి హింసా రాజకీయాలను తెలంగాణ తిరస్కరిస్తుందని, హింసకు, విధ్వంసకర చర్యలకు తెలంగాణలో తావు లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన యువజన విభాగాన్ని గూండాల విభాగంగా తీర్చిదిద్దుతోందని మండిపడ్డారు. మిగతా..2లో

## మా కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతాం.. కాంగ్రెస్ నాయకులకు కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్



- ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని
- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు.

హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. మిగతా..2లో

## భువనగిరిలో ఉద్రిక్తత.. ఒక్కసారిగా కాకరేపిన జిల్లా రాజకీయాలు..



వివరాలు 2లో..

యాదాద్రి: భువనగిరిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు దాడి చేయడం తెలంగాణ రాజకీయాలను వేడెక్కించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్తలు.. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేశారు. కార్యాలయం అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం చేశారు.

"ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండా రాజ్యం చలాయిస్తున్నారు. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేశారు. కార్యాలయం అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం

బీఆర్ఎస్ ఆఫీసు ఎదుటే బైఠాయించి నిరసన తెలిపారు. అయితే దాడి గురించి తెలుసుకున్న కారు పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడిస్తామని బీఆర్ఎస్ శ్రేణులు యత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వారంతా పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

**సమాధానం చెప్పలేక దాడులా?**

## ప్రాజెక్టును సందర్శించిన పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టుకు కేంద్రం కూడా తగిన సహకారం అందించాలని ఆశిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రూ.12 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని, ఈ ప్రాజెక్టు వల్ల జిల్లాకు, రాష్ట్రానికే కాదు... దేశానికి కూడా మంచి పేరొస్తుందని తెలిపారు. ఇక, సీఎస్ఆర్ నిధుల ద్వారా సంస్థ పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర గవర్నర్ పై మరోసారి విమర్శలు గుప్పించిన స్టాలిన్

మొదటి పేజి తరువాయి

తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవికి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కొంత కాలంగా భేదాభిప్రాయాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గవర్నర్ పై ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి విమర్శలు గుప్పించారు. తమిళనాడు అభివృద్ధిని గవర్నర్ జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. అసెంబ్లీకి వచ్చినా ప్రసంగించకుండానే మధ్యలో వెళ్లిపోయారని విమర్శించారు. ఆయన వ్యవహరిస్తున్న తీరు చిన్నపిల్లల చేష్టల మాదిరి ఉందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ బాధ్యతలను నిర్వహించలేకపోతున్నారని చెప్పారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించలేదని ఆరోపిస్తూ ప్రసంగం చేయకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి వెళ్లిపోయారు. ఈ పరిణామంతో ప్రభుత్వానికి, గవర్నర్ కు మధ్య మరోసారి విభేదాలు ఏర్పడ్డాయి.

## చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం: నిమ్మల రామానాయుడు

మొదటి పేజి తరువాయి

18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్ ను నిర్మిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని నిమ్మల మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ నెలలో డయాఫ్రమ్ వాల్ కాంక్రీట్ పనులు మొదలుపెడతామని... 2027 సెప్టెంబర్ కల్లా ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని తెలిపారు. 2017లో పోలవరం నిర్వాసితులకు చంద్రబాబు రూ. 800 కోట్ల పరిహారాన్ని అందించారని... ఇప్పుడు మరో రూ. 800 కోట్లకు పైగా నిధులను అందించారని చెప్పారు. వైసీపీ హయాంలో నిర్వాసితుల కాలనీల నిర్మాణం జరగలేదని... బిల్లుల చెల్లింపులు జరగలేదని దుయ్యబట్టారు.

## నా ఉద్దేశం అదికాదు.. తప్పుగా అనుకోవద్దు

మొదటి పేజి తరువాయి

శనివారం వీడియోను విడుదల చేశారు. "నిజామాబాద్ పట్టణంలో "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా ఈవెంట్ చేశాం. మన దగ్గర సినిమా ఈవెంట్స్ పెద్దగా జరగవు. అప్పట్లో "ఫిదా" సక్సెస్ మీట్ పెట్టాను. నిజామాబాద్ వాసిగా ఈ ప్రాంతంతో నాకున్న అనుబంధం అలాంటిది. మన సంస్కృతిలో ఉండే దావత్ గురించి, మటన్, తెల్ల కల్లు గురించి మాట్లాడాను. ఆ మాటల్లో తెలంగాణ వాళ్లను అవమానించానని, అవహేళన చేశానని కొంతమంది మిత్రులు కామెంట్లు చేసి, సోషల్ మీడియాలో పెట్టారని తెలిసింది. తెలంగాణ దావత్ నేను మిస్సవుతున్నాను. సంక్రాంతికి వస్తున్న ఈ రెండు సినిమాలు విడుదలయ్యాక దావత్ చేసుకోవాలని ఉంది అని చెప్పటం నా ఉద్దేశం. అదే విషయాన్ని ఈవెంట్ చివరిలోనూ చెప్పా. మన సంస్కృతిని నేను అభిమానిస్తా. అది అర్థం చేసుకోకుండా సోషల్ మీడియాలో రాద్ధాంతం చేస్తున్నారని తెలిసింది. నిజంగా మీరందరూ ఆ మాట వల్ల మనస్తాపం చెందితే క్షమించండి. నిజంగా నా ఉద్దేశం అది కాదు" అని స్పష్టం చేశారు.

ఆ సినిమాను గుండెలకు హత్తుకున్నారు..

నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో "ఫిదా" సినిమాను తీశానని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆ సినిమాకు ఎంతో ఆదరణ వచ్చిందన్నారు. కుటుంబ బంధానికి ఎంత విలువ ఇస్తామో అందులోని భానుమతి పాత్ర ద్వారా చెప్పామని.. ఆ మూవీ పెద్ద హిట్ అయ్యిందని తెలిపారు. అలాగే "బలగం" సినిమా తీసినప్పుడు తెలంగాణ సమాజం తమను అభినందించిందన్నారు. "ఇది మా సినిమా" అని ఇక్కడి ప్రజలు గుండెలకు హత్తుకున్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమపై ప్రశంసలు కురిపించాయన్నారు. తెలంగాణ వాసిగా ఈ రాష్ట్ర సంస్కృతిని హేళన చేస్తానని ఎలా అనుకున్నారో తెలియదన్నారు.

వారి సరదా ఎంతటి ఘోరానికి దారి తీసింది..

ఆ విధంగా పనిచేస్తా...

"నా మాటలు తప్పుగా అర్థం చేసుకుని ఉంటే క్షమించండి. మనోభావాలు దెబ్బతిన్నాయని అనుకుంటున్న వారికి నా క్షమాపణలు.. సినిమా రంగంలో కిందిస్థాయి నుంచి ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా ఎదిగాను. ఇటు సినిమా ఇండస్ట్రీ, అటు ప్రభుత్వానికీ మధ్యలో ఉంటూ పరిశ్రమకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నా. తెలంగాణలో తెలుగు సినిమా అభివృద్ధి చెందడంతో పాటు, యువతకు ఉపయోగపడేలా పనిచేస్తా. ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సూచనలు చేశారు. ఆ ప్రభుత్వంతో కూడా కలిసి పరిశ్రమ అభివృద్ధికి, తెలుగు సినిమాకు సహకారమందిస్తా. ఎఫ్‌డీసీకి రాజకీయాలతో సంబంధం లేదు. ఇలాంటి అనవసర విషయాల్లోకి నన్ను లాగొద్దని తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా" అంటూ దిల్‌రాజు వీడియోలో చెప్పుకొచ్చారు.

## ఈ నెల 27న తెలంగాణ పర్యటనకు వస్తున్న రాహుల్, ఖర్గే

మొదటి పేజి తరువాయి

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలో నిర్వహించనున్న 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ లేఖ రాశారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పోరాడుతుందని లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం విస్తృతమైన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.

## భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరు : ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజి తరువాయి

యాదాద్రి భువనగిరిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ జరిపిన దాడి వారి అసలు రంగును బట్టబయలు చేసిందని, కాంగ్రెస్ విష సంస్కృతికి ఇదొక నిదర్శనమని చెప్పారు. ఇలాంటి సిగ్గుమాలిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెబుతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**అసలేం జరిగిందంటే..**

హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు ఇవాళ ఉదయం కొండపోచమ్మ సాగర్ చూసేందుకు వచ్చారు. అక్కడ చాలాసేపు సరదాగా గడుపుతూ వీడియోలు తీసుకున్నారు. ఈ క్రమంలో సెల్ఫీ దిగేందుకు ప్రయత్నిస్తుండగా వారంతా డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. వాళ్లందరూ డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడగలిగారు.

## 10 గంటల్లో ప్రపంచాన్ని మార్చేయొచ్చు: ఆనంద్ మహీంద్రా

ఢిల్లీలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్-2025 సదస్సు

హాజరైన ఆనంద్ మహీంద్రా

వారానికి 70-90 గంటలు పనిచేయాలన్న నారాయణమూర్తి వ్యాఖ్యలపై స్పందన

నాణ్యతో కూడిన పని కొన్ని గంటలు చేసినా చాలన్న ఆనంద్

ఢిల్లీలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్-2025 సదస్సులో ప్రముఖ వ్యాపారవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే క్వాలిటీ వర్క్ అవసరమని అన్నారు. ఎంత పనిచేశారన్నది ముఖ్యం కాదు... ఎంత నాణ్యతతో పనిచేశారన్నదే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. పని-పని గంటలు-సమతుల్యత అనే టాపిక్ పై ఆనంద్ మహీంద్రా ప్రసంగించారు. రోజులో అధిక గంటలు పనిచేయాలన్న ఇటీవల ఇన్ఫోసిస్ నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన ప్రస్తావించారు. "నాకు నారాయణమూర్తి గారన్నా, ఇతర కార్పొరేట్ దిగ్గజాలన్నా చాలా గౌరవం ఉంది. అయితే నా ఉద్దేశం ఏంటంటే... ఎంతసేపు పనిచేశావన్నది ముఖ్యం కాదు... పనిలో నాణ్యత ముఖ్యం. అందుకే వారంలో 70 గంటలు, 90 గంటలు పనిచేయడం కంటే... నాణ్యత కూడిన పని చేయడంపై దృష్టి సారించాలి. నాణ్యమైన పని 10 గంటలు చేసినా చాలు...

## గ్రీన్ కో ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు..

మొదటి పేజి తరువాయి



భారతదేశంలో ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టారని పవన్ వెల్లడించారు. 2021లో కర్నూలులో గ్రీన్ కో ప్రాజెక్టు ప్రారంభం అయ్యిందని, ఈ ప్రాజెక్టు ద్వారా 10 వేల మందికి ప్రత్యక్షంగా, 40 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోందని ఆయన తెలిపారు. కాగా, శనివారం కర్నూలు జిల్లాలోని గ్రీన్ కో ప్రాజెక్టును పవన్ కల్యాణ్ సందర్శించారు. ప్రాజెక్టుకు సంబంధించి 45 హెక్టార్ల భూమి రెవెన్యూ, అటవీశాఖల మధ్య వివాదంలో ఉందని, దాన్ని పరిష్కరించేందుకే తాను వచ్చినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఆఫీసులో కూర్చుని చూడటం వేరని, ఫీల్డ్‌కి వచ్చి నేరుగా చూడటం వేరని ఉపముఖ్యమంత్రి చెప్పారు. అందుకే తానే స్వయంగా గ్రీన్ కో ప్రాజెక్టు చూసేందుకు వచ్చినట్లు పవన్ చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ రంగం తర్వాత గ్రీన్ ఎనర్జీ మీద ఫోకస్ చేస్తున్నారని, అందుకే వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్టు చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి చెప్పారు.

**వారి ఇళ్లకు రేపట్నుంచి వెళ్లనున్న టీటీడీ పాలకమండలి సభ్యులు..**

గాలి, నీరు, సౌర కాంతితో విద్యుత్ తయారు చేయడంలో ప్రపంచంలోనే ఇది మొదటి అతిపెద్ద ప్రాజెక్టని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇదో గొప్ప పర్యాటక ప్రాంతం అవుతుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ కో ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇంకా రూ.10 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఏపీలో మూడో వంతు విద్యుత్ అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చగలదని ఆయన చెప్పారు. ప్రాజెక్టు విషయంలో ఏ వివాదం ఉన్నా.. కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

**బీజేపీపై ఓ రేంజ్‌లో ఫైర్ అయిన షర్మిల**

కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. అటవీ భూములు ఎంతమేర అన్యాక్రాంతం అయ్యాయనే దానిపై త్వరలో డ్రైవ్ పెడతామని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఎన్ని ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయి, అలాగే ఇంకా ఎంతమేర మిగిలి ఉన్నాయనే విషయాలను డ్రైవ్ ద్వారా పరిశీలిస్తామని చెప్పారు. ఆ తర్వాత తానే నేరుగా ఫీల్డ్‌లోకి దిగనున్నట్లు పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

## భువనగిరిలో ఉద్రిక్తత.. ఒక్కసారిగా కాకరేపిన జిల్లా రాజకీయాలు..

మొదటి పేజి తరువాయి



భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.."ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండా రాజ్యం చలాయిస్తున్నారు. కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ గుండాలను పంపి దాడులు చేయించింది. ఇది అత్యంత హేయమైన చర్య. ప్రజలతోపాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారింది. దాడులు, గుండాగిరి తమ మార్కు పాలనని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంది. మా పార్టీ కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తాం. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలతోపాటు, వారి వెనక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని" అన్నారు.

ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?

భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు దాడి చేయడంపై మాజీమంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. "భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కానీ కాంగ్రెస్ వచ్చాక దాడులు వంటి విష సంస్కృతిని ప్రోత్సహిస్తోంది. యథా రాజా తథా ప్రజా అన్నట్లుంది కాంగ్రెస్ పార్టీ తీరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడులు చేస్తే, ఆ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ సోకాల్డ్ ఇందిరమ్మ రాజ్యం?. ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన?. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాగే దాడులు జరిగి ఉంటే మీరు అడ్డగోలుగా మాట్లాడే పరిస్థితులు ఉండేవా?. బీఆర్ఎస్ పార్టీపై గోబెల్స్ ప్రచారం చేసే అవకాశం ఉండేదా?. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో అశాంతి, అలజడి రేపారు. మా పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి దాడులు పునరావృతమైతే చూస్తూ ఊరుకునేది లేదు. తగిన రీతిలో బుద్ధి చెబుతామని" హెచ్చరించారు.

## మా కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతాం.. కాంగ్రెస్ నాయకులకు కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి



ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. ఇందిర రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గూండా రాజ్యం చలాయిస్తున్నారని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ గూండాలను పంపి దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని విమర్శించారు. దాడులు, గూండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంటుందని అన్నారు.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. వెంటనే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలతో పాటు, వారి వెనుక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

**పదేళ్లు మేం ఇలాగే చేస్తే పరిస్థితులు ఇట్లా ఉండేవా? : హరీశ్‌రావు**

బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు కూడా యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని హరీశ్‌రావు తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక దాడుల విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. యథా రాజ తథా ప్రజా అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడులు చేస్తే, ఆ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇదేనా మీ సోకాల్డ్ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాగే దాడులు జరిగి ఉంటే మీకు అడ్డగోలుగా మాట్లాడే పరిస్థితులు ఉండేవా అని కాంగ్రెస్ నాయకులపై హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీపైన గోబెల్స్ ప్రచారం చేసే అవకాశం ఉండేదా అని నిలదీశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో, ఏడాది కాంగ్రెస్ పాలనలో అశాంతి, అలజడి నెలకొన్నదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే చూస్తూ ఊరుకునేది లేదని.. తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## గ్రీన్ ఎనర్జీ రూపంలో ఏపీకి రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి



పూడిమడక తెచ్చి హైడ్రోజన్ ఉత్పత్తికి వాడితే కాలుష్యం తగ్గుతుందన్నారు. గ్రీన్ కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకోవర్ చేసి గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారని చెప్పారు. ఈ ప్లాంట్ మీద రూ.25వేలకోట్ల పెట్టుబడులు పెడుతున్నారన్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతులు జరుగుతాయని చెప్పారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్డ్ గ్యాస్ తయారీకి 500కేంద్రాలు పెడుతోందని వివరించారు. ఒక్కో కేంద్రం రూ.130కోట్ల పెట్టుబడి పెడుతున్నారని చెప్పారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుందని తెలిపారు. ఈ గడ్డి పెంచటానికి ఎకరాకు రూ.30వేల కౌలు రైతులకు రిలయన్స్ చెల్లిస్తుందన్నారు. ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుందని చెప్పారు. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ను కుప్పంకి తెచ్చిందన్నారు. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

సూర్యఘర్‌తో అదనపు ఆదాయం..

"ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుంది. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ని కుప్పంకి తెచ్చింది. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుంది. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాల ఏర్పాటు ఉచితంగా పెడుతున్నాం. మిగిలిన వారికి కూడా సౌర ఫలకాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ రాయితీ పోను మిగిలిన ఫలకాలను రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చే వరకూ కొంత మొత్తం విద్యుత్ వెనక్కి తీసుకుంటాం. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చాక యూనిట్ మొత్తం ఇంటి యజమానికి అప్పగిస్తాం. కుప్పంలో కొంతమందికి మానసిక ఎదుగుదల సమస్యలు, వినికిడి, మాటలు రాని సమస్యలు ఉన్నాయి. పిల్లల్లో సృజనాత్మకత పెంచటానికి యాప్‌ల సాయంతో శిక్షణ ఇస్తున్నారు. ఇది సత్ఫలితాలు ఇస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తెస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# కోళ్లు...కాళ్లు దువ్వేస్తున్నాయ్!

ముమ్మిడివరం, : సంక్రాంతి పండుగ సమీపించడంతో కోడిపందాల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత ఐదేళ్లుగా పందాలకు దూరంగా ఉన్న టీడీపీ నాయకులు కోడిపందాల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని వాటికి ఏర్పాట్లకు సంబంధించి ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. సంక్రాంతి పండుగ సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌లు పదేపదే సూచిస్తున్నా నిర్వాహకులు మాత్రం ఆ హెచ్చరికలు పట్టించుకోకుండా పందాల నిర్వహణకు సంసిద్ధమవుతున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని మురమళ్లలో భారీఎత్తున కోడిపందాల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పందెంరాయుళ్లు, పందాలు వీక్షించేందుకు వచ్చేవారు ఇప్పటికే పలు ప్రైవేటు కాటేజీలను బుక్ చేసుకున్నారు. పండుగ మూడు రోజులు బస చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మురమళ్లలోను, ముమ్మిడివరం మండలం కొమానపల్లిలో ఉన్న ప్రైవేటు గెస్ట్‌హౌస్‌లు ఇప్పటికే బుక్ అయ్యాయి. కాట్రేనికోన మండలం చెయ్యేరు, గెద్దనాపల్లిలోని, ముమ్మిడివరం మండలంలోని రాజుపాలెం, కొత్తలంక, అన్నంపల్లి, గేదెల్లంక, అయినాపురం తదితర గ్రామాల్లో కోడిపందాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి. రాజుపాలెంలో కోడిపందాల నిర్వహణకు సంబంధించి బరి నిర్వాహకుడు బీజేపీ మండలస్థాయి నాయకుడు. రూ.9.50 లక్షలకు నిర్వాహకుల వద్ద పాడుకున్నట్టు సమాచారం. ఈ రూ.9.50 లక్షల్లో కొంత గ్రామంలోని దేవాలయాలకు, పోలీసు, రెవెన్యూ, మీడియాకు ఇంతని కేటాయించినట్టు సమాచారం. మూడు రోజులపాటు కోడిపందాలు, పేకాట, మద్యం, బిర్యానీ, పకోడీ స్టాల్స్ వంటివి ఏర్పాటుచేసేందుకు బరుల వద్ద ఒక్కొక్క దానికి ఒక్కో రేటు నిర్ణయించి వారికి కేటాయిస్తున్నారు. ఈ ఏడాది పండుగ మూడు రోజులు కోడిపందాలు, గుండాట, పేకాట వంటికి జోరుగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. పందాల నిర్వహదారుల నుంచి బరుల నిర్వాహకులు కోడిపందాలు, పేకాట, బిర్యానీ, మాం సం పకోడి వంటి స్టాల్స్ ఏర్పాటుకు పాట పాడుకుని వాటిని ఏర్పాటుచేసే పనుల్లో నిమగ్నమయ్యారు. అధికారులు కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించినా నిర్వాహకులు వాటిని పట్టించుకోకుండా తమ ఏర్పాట్లలో మునిగారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
ఆదివారం - 12 - జనవరి - 2025

## బిజెపి పార్టీ మండల అధ్యక్షుడి గా ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి



ఆత్మకూరు (కదిలించే వార్త) జనవరి 11: ఆత్మకూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా ఎన్నికల అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన గట్టు వేణు ఎంపికయ్యారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి గతంలో మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వహించారు. నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల శ్రీకాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తన ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ, పరకాల నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి , ముత్యాల శ్రీనివాస్, గురజాల గురజాల శ్రీరామ్ రెడ్డి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు కార్యకర్తలతో మమేకమై కలిసి పని చేస్తానని బాధ్యతాయుతంగా కార్యకర్తలతో కలిసి పని చేస్తానని తెలియజేశారు.

## శ్రీ వేద పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



శాయంపేట (కదిలించే వార్త) జనవరి 11: హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్ద కోడెపాక గ్రామానికి చెందిన శ్రీ వేద పాఠశాలలో శనివారం రోజు అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లులు ముగ్గుల పోటీలో పాల్గొని చూడ చక్కని రంగవల్లులతో అలరించారు. అదేవిధంగా పిల్లలకు భోగి పండ్లతో ఆశీర్వచనం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రులు మార్క అరుణ, జ్యోతి, రాజేశ్వరి, దేవిక, దేవేంద్ర, అనిత, భవాని, ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలైకు వెళుతున్న అయ్యప్ప స్వామి భక్తులు



కనేకల్ (కదిలించే వార్త) జనవరి 11: కనేకల్ గ్రామంలో శనివారం రోజున చెరువుగట్టు దగ్గర ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి భక్తులు మండల దీక్షలో ఉన్న స్వామి భక్తులు శబరిమలై లో జరుగుతున్న అఖండ మకర జ్యోతి దర్శనం కోసం వెళుతున్న అయ్యప్ప భక్తులు 40 రోజుల దీక్షలో ఉన్న వారు శనివారం రోజున అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కార్యక్రమాలు నిర్వహించారు. స్వాములు పాటలు భజనలతో ఆలయ ప్రాంగణమంతా స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ భక్తులు నినాదాలతో హోరెత్తించారు ఉదయం నుండి అయ్యప్ప స్వామికి అభిషేకాలు దీపారాధన నిర్వహించి అందరూ స్వామి సన్నిధిలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించి మధ్యాహ్నం తీర్థప్రసాదాలు వినియోగించారు అనంతరం సాయంత్రం కనేకల్ నుండి శబరిమలై కు భజనలతో అయ్యప్ప స్వాములు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వందల మంది భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న సుదర్శన్



కనేకల్ (కదిలించే వార్త) జనవరి 11: కనేకల్ పరిధిలోని కలేకుర్తి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలైన మరియు వాల్మీకి సాధికార సమితి సభ్యులైన సుదర్శన్ తెలుగుదేశంలోని శాశ్వత సభ్యత్వం కోసం అక్షరాల లక్ష రూపాయలతో టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## వైసిపి లింగాల మండల కన్వీనర్ గా బాబు రెడ్డి



లింగాల (కదిలించే వార్త) జనవరి 11: లింగాల మండలంలోని వైసీపీ మండల కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన అంబకపల్లి గ్రామానికి చెందిన వెంగల్ రెడ్డి బాబు రెడ్డిని లింగాల మండల్ కన్వీనర్ గా నియమించారు. లింగాల వైసిపి మండల కన్వీనర్ బాబురెడ్డి మాట్లాడుతూ వైఎస్ కుటుంబ సభ్యులకు వైయస్ ఎంపీ అవినాష్ రెడ్డికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యత నా మీద పెట్టినందుకు వాళ్ల కుటుంబానికి వైయస్సార్ సిపి పార్టీకి నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆయన అన్నారు.లింగాల మండల నాయకులకు వైసీపీ కార్యకర్తలకు లింగాల మండల కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తానని ఆయన అన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన బైక్ భాస్కర్ రెడ్డి.



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 11: 2011 నుంచి 2014 వరకు కదిరి వైసిపి నియోజకవర్గ ఇన్చార్జిగా వున్న సమయంలో ఇస్మాయిల్ ఆధ్వర్యంలో తనకల్లు మండలంలో పార్టీ మండల కన్వీనర్ గా మరియు సర్పంచ్ గా పార్టీకి ఎన్నో సేవలు అందించారు మరియు 2019లో డాక్టర్ పి వి సిద్ధారెడ్డి గెలుపు కోసం ఎన్నికల్లో సమయంలో తనకల్లు మండలంలో అంతా చురుగ్గా పాల్గొన్నారు అలాగే 2024 వ సంవత్సరంలో బిఎస్ మక్బూల్ అహ్మద్ గెలుపు కోసం తనకల్లు మండలంలో ఇస్మాయిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించినప్పుడు మరింత చురుగ్గా ఎన్నికల్లో కష్టపడ్డారు బైక్ భాస్కర్ రెడ్డి అలాగే పార్టీలో మరెన్నో పదవులఅనుభవించాలని నా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తనకల్లు మండలం.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అన్నారు

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులను ప్రకటించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

హాజరైన టిడిపి మండల నాయకులు కూటమి శ్రేణులు





తనకల్లు (కదిలించే వార్త) జనవరి 11: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శనివారం అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు. టిడిపి పార్టీకి చెందిన జిల్లా బీసీ సంగం ఉపాధ్యక్షులు సోంపాల్యం నాగభూషణాన్ని కమిటీ మెంబర్గా అదేవిధంగా పొత్తు ధర్మాన్ని పాటిస్తూ జనసేన మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులును బీజేపీ నుంచి మండల బీజేపీ నాయకుడు సురేష్ గోపినీ ఎమ్మెల్యే సమక్షంలో ఎన్నుకున్నారు మరియు ప్రభుత్వ డాక్టర్ల విజయ్ బాబు, రమేష్ నాయక్, భాస్కర్ నాయక్ ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ::- తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తగిన సహాయాన్ని నూతన రిక్వైర్మెంట్ ఏమైనా ఉంటే వాటిని త్వరగా అందించే విధంగా చూస్తానని మండలంలో ఎక్కువమంది బలహీనవర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ ఉన్న మండలం కాబట్టి మంచి సదుపాయాలను ఈ ప్రభుత్వం అందుబాటులోకి తెస్తుందని నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ మెంబర్లు ఆసుపత్రి పర్యవేక్షణ ఉండాలని డాక్టర్లు నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. సోంపాల్యం నాగభూషణం మాట్లాడుతూ::- ప్రభుత్వ ఆసుపత్రిని గత ప్రభుత్వంలో గాలికి వదిలేసారని నూతనంగా అభివృద్ధి కమిటీ టీడీపీ పార్టీ మెంబర్గా నన్ను ఎన్నుకోవడం జరిగిందని, ఎమ్మెల్యే ఈ కార్యక్రమానికి హాజరైనందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు

కదిరి పర్యటనలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి డా శ్రీనివాస్ తో డా కొప్పుల విజయ్ కుమార్..



కడప (కదిలించే వార్త) జనవరి 11: కేంద్ర ప్రభుత్వ విధానములో భాగంగా సహకార సంఘం ఆర్థిక బలోపేతం కావడానికి కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ వివిధ విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నదని వాటి అమలు ద్వారా సహకార సంఘములు ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలని కేంద్ర ప్రభుత్వ సహకార సంఘం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ప్రతినిధి డాక్టర్ ఎస్. ఎల్. ఎన్. టి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం కదిరి పర్యటనలో భాగంగా ఆయన కదిరి ప్రాంతంలోని సహకార ప్రాథమిక వ్యవసాయ సంఘాలను సందర్శించారు. ఈ క్రమంలో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలసి యువతకు, రైతులకు ఉపాధి అవకాశాల కల్పన పలు అంశాలపై చర్చించారు. సహకార సంఘాల సభ్యుల భాగస్వామ్యాన్ని పెంచే విధంగా వారికి అవగాహన పెంపొందించడానికి వ్యాపార అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకోవాలని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ సంఘ సందర్శనలో భాగంగా వివరించారు. భారత ప్రభుత్వ సంస్థల అయినటువంటి నాబార్డ్ ఎన్డిపిడిబి ఎన్సీడీసీ ఎన్పఫ్డిపి వంటి సంస్థలకు మార్గదర్శకాలు సూచించడం జరిగిందని వీటి అమలకు కేంద్ర స్థాయిలో వివిధ మంత్రిత్వ శాఖలతో కూడిన నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సహకార అభివృద్ధి కమిటీలు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ గారి యొక్క ఆధ్వర్యంలో జిల్లా సహకార అభివృద్ధి కమిటీలు ఏర్పాటు కావడం జరిగిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో యువతకు కూడా అనేక రకాల ఉద్యోగ, ఉపాధి అవకాశలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అదనంగా 25 వేల నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు డైరీ ఫిషరీ కోపరేటివ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సహకార సంఘంలో ఆర్థిక బలోపేతానికి భాగంగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నాబార్డ్ ద్వారా దేశవ్యాప్తంగా ఒకే సింగిల్ నేషనల్ సాఫ్ట్వేర్ నెట్వర్క్ ద్వారా 67 వేల సహకార సంఘాలలో కంప్యూటరీకరణ చేపట్టడం జరిగింది. ఈ కంప్యూటర్ కరుణ ద్వారా సంఘముల వ్యాపార లావాదేవీలలో పారదర్శకత జవాబుదారీతనం తీసుకురావడం ద్వారా సంఘ సభ్యులకు సకాలంలో అందించడం జరుగుతుందని తెలిపారు. వీటి అమలకు రాష్ట్రాలకి 652.70 కోట్లు, 140.92 కోట్లు నాబార్డ్ కి కేంద్ర ప్రభుత్వం అందించడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి కుసుం పథకం ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో సోలార్ పవర్ ప్లాంట్స్ ని ఏర్పాటు చేయడం సంఘ సభ్యులకి విద్యుత్ సరఫరా చేయడం ద్వారా సంఘము యొక్క ఆదాయం పెంచడానికి కేంద్ర సహకారం ఏర్పాటు చేయడం తయారు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ టి. గోపాల్, సైదాపురం సిబ్బంది హనుమంతు రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, ముదిగుబ్బ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ డా. కోలా వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు..

## "వైద్యుల సేవలు" అభినందనీయం...

- తెలుగు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు "ఉప్పు శ్రీకాంత్ రాయల్", జిల్లా కో కన్వీనర్ పి కృష్ణమూర్తి,
- ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ "బండారు కిషోర్ కుమార్", కో కన్వీనర్ "బి రామచంద్ర".
- గౌరవ సలహాదారుడు "కేత బోయిన సుధీర్ కుమార్".



కడప (కదిలించే వార్త) జనవరి 11: కరోనా కష్టకాలంలోనే కాక అత్యవసర సమయాలలో రాత్రి పగలకు అనే తేడా లేకుండా వైద్యులు చేసే సేవలు అభినందనీయమని తెలుగు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు "ఉప్పు శ్రీకాంత్ రాయల్" తెలిపారు. నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ లో సంక్రాంతి సంబరాల సందర్భంగా ప్రముఖ వైద్యులకు దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా "ఉప్పు శ్రీకాంత్ రాయల్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను రక్షించిన ఘనత వైద్యులకే చెందుతుందని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు ప్రమాద సంఘటనలు జరుగుతే ప్రభుత్వం నుండి వచ్చే ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు యూనియన్ తరపున పోరాడి జర్నలిస్టులకు అందించేందుకు ముందుంటామని తెలిపారు. జిల్లా కో కన్వీనర్ పి కృష్ణమూర్తి మాట్లాడుతూ అత్యవసర సమయాలలో ప్రజల ఆరోగ్యానికి వెన్నుదన్నుగా నిలబడి సేవలందించే ఘనత వైద్యులకే దక్కుతుందన్నారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ "బండారు కిషోర్ కుమార్" మాట్లాడుతూ వైద్యులను నారాయణో హరి అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలకి సకాలంలో వైద్య సేవలను అందించి ప్రజలను ప్రాణాలను కాపాడడంలో దేవుని స్థానం పొందారని తెలిపారు. అనంతరం వైయస్సార్ ప్రెస్ క్లబ్ లక్ష్మనాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు జర్నలిస్ట్ చేస్తున్న సేవలు హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి మరిన్ని సేవలు చేయాలని కోరారు. అలాగే కో కన్వీనర్ బి రామచంద్ర, ప్రింట్ మీడియా సీనియర్ జర్నలిస్టు చంద్ర ఓబులయ్య లు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం ఆరోగ్యమే ప్రధానమని తెలుగు జర్నలిస్టు ఫోరం లక్ష్మమని ఆయన తెలిపారు. జర్నలిస్టులో కులమత బేధాలు లేకుండా ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పనిచేసే పరిస్థితి ఉంటుందని జర్నలిస్టు తమ ఆరోగ్యం కూడా దృష్టి కేంద్రీ కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు జర్నలిస్టులు ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఉంటే తమ యూనియన్ దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా వైద్యులతో సంప్రదించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు.తమ వంతు కృషి చేస్తామని వాళ్ళు తెలిపారు. జర్నలిస్టు వృత్తి అంటేనే ఒత్తిడితో కూడుకున్నది జర్నలిస్టులు ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా సమాజానికి ఎన్నో విశిష్టమైన సేవలను అందిస్తున్నామని దృష్టి పెట్టి జర్నలిస్టులు జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షుడు విజయ్ బట్టర్ మాట్లాడుతూ వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించిన వైద్యులను గుర్తించి సమాజంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టు యూనియన్ దుశ్శాలవాలతో వైద్యులను ఘనంగా సత్కరించడం మంచి శుభ పరిణామమని ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ రాజంపట్ల తెలుగు ఫెడరేషన్ జర్నలిస్టులు ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల పట్ల కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని ఆ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మావతి వోల్టేజ్ హోమ్ నిర్వాహకులు రాంబాబు ప్రముఖ వైద్యులు,ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## మరపురాని మంచి మనిషి వైఎస్ అభిషేక్ రెడ్డి

యువ నేతకు కన్నీటి వీడ్కోలు

వైయస్ అభిషేక్ పార్థివ దేహానికి మాజీ సీఎం వైఎస్ జగన్ నివాళి

అంత్యక్రియల్లో భారీ జనవాహిని





అంతిమయాత్రలో నడుచుకుంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు పాల్గొన్నారు.



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 11: వైయస్సార్సీపి డాక్టర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహాన్ని శనివారం సందర్శించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , ఆయన సతీమణి వైయస్ భారతి లు నివాళులర్పించారు. డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి అనారోగ్య కారణంగా గత కొంతకాలంగా హైదరాబాదులో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందిన విషయం విధితమే. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్ భారతి రెడ్డి లు బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పులివెందులకు కుటుంబ సమేతంగా వచ్చి నివాళు లర్పించారు. అనంతరం డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి సతీమణి సౌమ్య, పిల్లలను తల్లిదండ్రులు వైఎస్ మదన్మోహన్ రెడ్డి, మాధవి రెడ్డిలను ఓదార్చారు. తన పెదనాన్న వైఎస్ ప్రకాష్ రెడ్డి, చిన్నాన్న వైఎస్ మనోహర్ రెడ్డి లను అడిగి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కూటమిలో పాల్గొన్నారు. పులివెందులలోని వైయస్ మదన్మోహన్ రెడ్డి ఇంటి నుంచి ప్రారంభమైన వైయస్ అభిషేక్ రెడ్డి

### అభిషేక్ రెడ్డికి పలువురి నివాళి.

వైసీపీ నేత డాక్టర్ అభిషేక్ రెడ్డి మృతదేహాన్ని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, జమ్మలమడుగు, మైదుకూరు మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, రఘురాంరెడ్డి, కమలాపురం టిడిపి నేత పుత్త నరసింహారెడ్డి, పులివెందుల మాజీ ఎమ్మెల్సీ టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, కడప మాజీ ఎమ్మెల్యే అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, తదితర నేతలు నివాళులర్పించారు. వైయస్ కుటుంబ సభ్యులు వైఎస్ ప్రతాపరెడ్డి, వైయస్ ఆనంద రెడ్డి, వైయస్ వెంకటరెడ్డి ,వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, సర్వోత్తమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు రామనాథ్ ,కోడి రమణ,హఫీజ్ ,మైనార్టీ నేతలు నూరుల్లా, ఓ తూరు రసూల్, ఖాదర్ , శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, మాజీ చైర్మన్ చెన్నారెడ్డి, వైసిపి నేతలు లింగాల సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి, వైసీపీ లింగాల మండలం అధ్యక్షులు బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

-గ్రాట్యుటీ అమలు చేయాలి

-ఏపీ,అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్లు యూనియన్ (సిఐటియు )



అనంతపురం(కదిలించే వార్త) జనవరి 11: అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయక్ భవన్ నందు స్థాయి సమావేశం ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సుబ్బరావమ్మ ముఖ్య అతిథి హాజరై ప్రసంగించారు ఇంతకుముందు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1975 దేశవ్యాప్తంగా మొదటి 2600 సెంటర్లకు ప్రారంభమై నేడు 14 లక్షల సెంటర్లు 28 లక్షల మంది అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు 10కోట్ల మంది పేద గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకి అనేక సేవలందిస్తున్నారు .ఇలాంటి అంగన్వాడీలన్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం గనే నాయక్ భవనం నందు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రప్రధానకార్యదర్శి కె.సుబ్బరావమ్మ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐసీడీసీ,2 ప్రాజెక్టు లతో ప్రారంభం అయినది.. నేడు మనరాష్ట్రంలో 257 ప్రాజెక్టు లలో 55600 సెంటర్లులలో 1లక్షమంది అంగన్వాడీలు పనిచేస్తున్నారు... ఐఫా ఏర్పడి 34 సంవత్సరాల్లో ఐసిడిఎస్ కాపాడుకోవడానికి అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు జరిగాయి.విజయాలుసాధించుకొన్నాము.. ఫలితంగా నేడు దేశవ్యాప్తంగా 24 రాష్ట్ర లోఅంగన్వాడీ యూనియన్ విస్తరించిది. మన రాష్ట్రంలో అంగన్వాడీలు సమస్యలు పరిష్కారం కోసం చారిత్రక పోరాటాలు చేశారు..తీవ్రనిర్బంధాలు , అక్రమ అరెస్టులు, కుటుంబ సభ్యులను అరెస్టు చేయడం, గుర్రాలు తో తొక్కించటం, ముళ్ళు కంచెలు,లాఠీలు, అరెస్టులు,జైలు, ఎస్మా ప్రయోగించటం,మెమోలు, షోకాజ్ నోటీసులు...అన్నింటినిఎదిరించి అంకుటితదీక్ష,పట్టుదలతో ఐక్యం చేసిన పోరాటాల ఫలితంగా నేడు వేతనాలు వర్కర్ 11,500 హెల్పరు 7000, మినీ వర్కర్ 7000 రూపాయలు పెంచుకోవడం జరిగింది మరికొన్ని హక్కులు సాదించుకున్నాము..మొదటలో సెంటర్లు అద్దెలు,టి ఏ,బిల్లులు, మెటర్నిటీ లీవు.వర్కర్లకు సూపర్వైజర్ పోస్టుల్లో 50 %ప్రమోషన్లు ,జి .ఒ,లు సాగింది ంంచాం.. హెల్పర్లు ప్రమోషన్ లు ,జి .ఒ,సాధించాం.అలానే ఇటీవలకాలంలో సూపర్వైజర్ పోస్టులకి, హెల్పర్లు ప్రమోషన్లకు వయోపరిమితి 45 నుండి50 సంవత్సరాలు పెంపు, రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాలపెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్ వర్కరుకు 50 వేలనుండి లక్ష రూపాయలకు పెంపు ,హెల్పర్లుకు 20 వేలనుండి 40 వేలుకు పెంపు, మినీవర్కర్ 20 వేలనుండి లక్ష రూపాయలు పెంపు,,టి ఏ,బిల్లుల జీవో వంటి అనేక జీవోలు సాధించుకున్నాం. అంగన్వాడీ ప్రైవేటు సమస్దలు అక్షయపాత్ర, వేదాంతా,ఇసు కాను వంటి జోక్యాన్ని తిప్పి కొట్టాం... అంగన్వాడీ లకు బయోమెట్రికు రద్దు, సెంటర్లు మెర్జింగ్ ఎదుర్కొంటున్నం .గుజరాత్ అంగన్వాడి మహిళలు సుప్రీంకోర్టులో చేసిన న్యాయ పోరాట ఫలితంగా అంగన్వాడీలందరికీ గ్రాడ్యుటీ అమలు తీర్పు చెప్పింది కానీ నేటికీ దేశవ్యాప్తంగా అమలు రావట్లేదు. గుజరాత్ హైకోర్టు అంగన్వాడీ వర్కర్లను మూడో తరగతి హెల్పర్లను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఇచ్చిన తీర్పు అమలు చేయట్లేదు. 2013లో ఐ ఎల్ సి అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, పెన్షన , పిఎఫ్, ఇఎస్ఎస్ సౌకర్యం ఇవ్వాలని నిర్ణయా అమలులేదు. ఐసిడిఎస్ కి కేంద్రంలో బడ్జెట్ తగ్గించడం వల్ల ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తున్నారు.సెంటర్లు కుదించటానికి నూతనవిధ్యావిధానంతెచ్చారు. ఐఫా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రాట్యుటీ అమలుచేయాలని,కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని ,పెన్షన్ 10000 ఇవ్వాలని మినీ సెంటర్లో మెన్ సెంటర్ లగా మార్చుతూ జీవో ఇవ్వాలని ,మట్టి ఖర్చులు జీవో ఇవ్వాలని ,సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 164 సూపర్ వైజరుపోస్టులుఇవ్వాలని,వేతనంతో ల్యాడిన మెడికల్ లీవు ,ప్రైవేటీకరణ విధానాలు ఆపాలని, కార్మిక కోడ్లు రద్దు చేయాలని ,పెరుగుతున్న ధరలను అదుపు చేయాలని ,ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. రాబోయే కాలంలో పైసమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ లు ఐక్యం పోరాటానికి సిద్ధం కావాలని కోరుతున్నాం .. రాష్ట్ర వ్యాప్తంగా చాలి చాలని వేతనాలతో పెరిగిన ధరలతో సతమతమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచడం దుర్మార్గమన్నారు. వీటికి నిరసనగా భోగి మంటలలో విద్యుత్ బిల్లులు తగలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శకుంతల ,రమాదేవి, కాత్యాయని జ్యోతి లతా,విజయ, శ్రీదేవి, రంగమ్మ, నక్షత్ర, రేవతి, అరుణ, పాతక్క, రామాంజనమ్మ,విజయనిర్మల, తిప్పీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి జయంత్యోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత.



గుంటూరు (కదిలించే వార్త) జనవరి 11: గుంటూరు టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సావిత్రి బాయి జయంత్యోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత. సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిరు. బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా సావిత్రి బాయి పోరాటం చేశారంటూ కొనియాడిరు అట్టడుగు వర్గాలు, మహిళల విద్య కోసం సావిత్రి బాయి చేసిన సేవలు స్ఫూర్తిదాయకం. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి భాయీ పూలే మహిళా, బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారు. దేశంలోనే మొట్టమొదటి బాలికా పాఠశాలను నెలకొల్పిన సావిత్రి బాయి పూలే సామాజిక సంస్కర్తగా, రచయితగా స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అని కొనియాడిన మంత్రి సవిత. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళ మాధవి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలలోని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి



తిరుపతి (కదిలించే వార్త) జనవరి 11: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలోని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి.

## 45వ డివిజన్ మున్సిపల్ కార్మికులకు పనిముట్లు అందజేసిన పొత్తూరు దినేష్ చౌదరి

### దినేష్ చౌదరిని అభినందించిన ఎమ్మెల్యే సోదరుడు దగ్గుపాటి ప్రతాప్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నాయకుడు గంగారామ్



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 11: 45వ డివిజన్ లో పనిచేసే మున్సిపల్ కార్మికులకు టిడిపి నాయకుడు పొత్తూరు దినేష్ చౌదరి పనిముట్లు అందజేశారు. తన సొంత ఖర్చులతో పనిముట్లు కొనుగోలు చేసి వాటిని అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోదరుడు దగ్గుపాటి ప్రతాప్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నాయకులు గంగారాం చేతుల మీదుగా ఈ పనిముట్లను మున్సిపల్ కార్మికులకు అందించారు. ఈ సందర్భంగా దినేష్ చౌదరి మాట్లాడుతూ పనిముట్లు సరిగా లేక మున్సిపల్ కార్మికులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా తన సొంత ఖర్చులతో వీటిని అందించినట్లు తెలిపారు. మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఆయన అభిప్రాయపడ్డారు. దినేష్ చౌదరిని దగ్గుపాటి ప్రతాప్ తో పాటు బుగ్గయ్య చౌదరి, గంగారాం ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ కార్మికులకు మనం ఎంత సహాయం చేసినా తక్కువే అవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి నాయకులు రమణ, నరేంద్ర చౌదరి, దాడి శ్రీనివాస్ చౌదరి, కడ్డీల శీన, మహిళా నాయకురాలు చరిత తదితరులు పాల్గొన్నారు.




## సంక్రాంతి వేళ శుభవార్త చెప్పిన సీఎం చంద్రబాబు

### రాష్ట్రంలోని వివిధ వర్గాలకు బకాయిలు విడుదల చేస్తున్న ప్రభుత్వం

### రూ.6,700 కోట్ల బకాయిలు విడుదల చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు ప్రకటన

### ఈ నిర్ణయం లక్షల మంది ఇళ్లలో సంతోషాన్ని తెస్తుందని వెల్లడి



రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు, చిన్న కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ప్రకటించారు. రూ. 6,700 కోట్ల మేర బకాయిలు విడుదల చేస్తున్నామని వెల్లడించారు. సంక్రాంతి పండుగ సమయంలో రాష్ట్రంలో వివిధ వర్గాలకు మేలు చేసేలా నేడు ఆర్థికపరమైన నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. అనేక ఆర్థిక ఇబ్బందులు, అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, ఆయా వర్గాలకు మేలు చేయాలనేదే తమ ప్రయత్నమని స్పష్టం చేశారు. "బకాయిలకు సంబంధించిన నిధుల విడుదలపై నేడు తీసుకున్న నిర్ణయం లక్షల మంది ఇళ్లలో సంతోషాన్ని తెస్తుంది. పండుగ వేళ వారి ఆనందం మాకు అత్యంత సంతృప్తినిస్తుంది. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేసేలా నిరంతరం శ్రమిస్తాం... ప్రజల సంతోషం కోసం ప్రతిక్షణం పనిచేస్తాం... అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## కేజ్రీవాల్! గెలిచేందుకు మాకు మా కమలం గుర్తు చాలు: బీజేపీ నేత

### రమేశ్ బిధూరిని బీజేపీ సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తుందేమోనని కేజ్రీవాల్ ఎద్దేవా

### గెలుపు కోసం మాకు సీఎం అభ్యర్థి అవసరం లేదు... కమలం గుర్తు చాలన్న బీజేపీ నేత

### కోర్టు నిబంధనల ప్రకారం కేజ్రీవాల్ సీఎం కాలేరన్న బీజేపీ నేత



ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఆమ్ ఆద్మీ పార్టీకి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పాలేమో... కానీ తమ పార్టీ విజయానికి కమలం గుర్తు చాలని బీజేపీ నేత ఆర్పీ సింగ్ అన్నారు. ఇటీవల ఢిల్లీ సీఎం అతిశీపై బీజేపీ నేత రమేశ్ బిధూరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ... రమేశ్ బిధూరిని బీజేపీ సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తుందేమోనని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆర్పీ సింగ్ స్పందించారు. ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ మంజూరు చేసిన సమయంలో కోర్టు పెట్టిన షరతులను కేజ్రీవాల్ గుర్తుంచుకోవాలన్నారు. కేజ్రీవాల్ ఎప్పుడూ సీఎం అభ్యర్థి గురించే మాట్లాడుతున్నారన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి తానే సీఎం అభ్యర్థిని అని... బీజేపీ నుంచి ఎవరు అని ఆయన ఆలోచిస్తున్నారని, కానీ కోర్టు పెట్టిన షరతుల ప్రకారం ఆయన సీఎం కాలేరన్నారు. ఆయన ఎలాంటి దస్త్రాలపై సంతకాలు చేయరాదన్నారు. ఢిల్లీ మద్యం కేసులో అరెస్టై... ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న కేజ్రీవాల్ కనీసం సీఎం కార్యాలయానికి కూడా వెళ్లరాదన్నారు. ఇప్పటికీ కోర్టు ఆదేశాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ ఆయన ప్రతిసారి సీఎం అభ్యర్థి గురించి మాట్లాడుతున్నారని, తమ సీఎం అభ్యర్థి కమలం పువ్వు గుర్తే అన్నారు. మా పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి నీతిమంతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరతారని తెలిపారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు..





పుట్టపర్తి, (కదిలించే వార్త) జనవరి 11: స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ మరియు పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి వేరువేరుగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బి. సి. సంక్షేమ శాఖ అధికారులు, వివిధ సంఘాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ చరిత్రలో వడ్డే ఓబన్న జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వీరి సేవలను గుర్తించిరాష్ట్రప్రభుత్వంతొ సారిగా అధికారికంగాజయంతి వేడుకలునిర్వహించుకోవడం శుభపరిణామం అని అన్నారు. వడ్డేఓబన్న త్యాగాలు భావి

**తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆనాడు వడ్డే**



ఓ బన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. 18 57 లో జరిగిన స్వాతంత్ర ఉద్యమానికి ముందు భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డే ఓబన్న కీలకపాత్రవహించారని పేర్కొన్నారు. పేద రైతుల హక్కులను కాపాడడానికి, ముఖ్యంగారైతులపైఅధికపన్నులు విధించడం పట్ల బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన యోధుడని జిల్లాకలెక్టర్ తెలిపారు. వడ్డే ఓబన్న ప్రజల కోసం రైతుల కోసం బ్రిటిష్ పాలన కు వ్యతిరేకంగా చేసిన త్యాగం ,దేశభక్తి, ధైర్యం ప్రజల హృదయాలలో నిలిచిపోయిందని ఆయన జాతికి చేసిన సేవలు మరువరానివని అన్నారు. నేడు ఆయన జయంతిని వివిధ ప్రాంతాలలో చేస్తూ ఆయనను గౌరవిస్తూ అనేకకార్యక్రమాలుజరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రయోజనం కోసం చేసిన కృషి నేటి తరం వారి మనసులలో గాఢమైన గుర్తింపును అందించే విధంగా వడ్డే ఓబన్న చరిత్ర నిలుస్తోందన్నారు. వడ్డే ఓ బన్న ఆనాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా చేసిన స్వాతంత్ర పోరాటం, త్యాగాలు నేటి తరానికి ఆయనజీవితంఆదర్శమన్నారు. వడ్డే ఓబన్న,11 జనవరి 18 07 సంవత్సరంలో నంద్యాల జిల్లా సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో వడ్డే సుబ్బన్న మరియు సుబ్బమ్మ దంపతులకు జన్మించారని, వడ్డే ఓబన్న గ్రామ రక్షకునిగా (తలారి) పనిచేస్తూ బ్రిటిష్ పాలనలో గ్రామరక్షకుల జీతాలు రద్దు చేయబడిన తర్వాత రైతుల కష్టాలను గుర్తించి వారి హక్కుల సాధన కోసం ఉద్యమించారని ఎమ్మెల్యే తెలిపారు. 18 45 సంవత్సరంలో వడ్డే ఓబన్న ఈ ఉద్యమంలో కీలకపాత్ర వహించారన్నారు. అలాగే సుమారు 9,000 మంది సైనికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించుకోవడానికి కారకులైన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ , సవితమ్మ కు వడ్డెర్ల సమాజం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. వడ్డెర్ల ను ఎస్టీలుగా గుర్తించాలన్న డిమాండ్ మరియు వడ్డెర్ల కార్పొరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అధిక నిధులు మంజూరు చేయుటకు తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ఏడాది నవంబర్ మాసంలో అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వడ్డెర్లకు మద్దతుగా ప్రస్తావించిన తీరును గుర్తు చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించడం జరిగిందని, నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భరతమాత స్వేచ్ఛ కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న అని, నీతి నిజాయితీకి మారుపేరుగా మరో ఉద్యమకారుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి కుడి భుజంగా ఉంటూ తన దేశభక్తిని చాటుకున్న గొప్ప దేశభక్తుడు వడ్డే ఓబన్న అని మాజీ మంత్రి తెలిపారు. జాతికి చేసిన సేవలు నేటికిని ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని తెలిపారు. ఆయన జీవితం నేటి యువతకు ఒక స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ముఖ్యంగా వడ్డే బోయ, యానాది, చెంచు తదితర బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారి హక్కుల సాధన కోసం కృషి చేసిన గొప్ప మానవ వాది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహించడం పట్ల కూటమి ప్రభుత్వానికి మాజీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు వడ్డెర్ల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేడు స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర హక్కుల కోసం పోరాడిన వీరుడైన వడ్డే ఓ బ న్న జయంతిని తొలిసారి అధికారికంగా నిర్వహించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వడ్డెర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అలాగే జిల్లాలో అన్ని మండలాల్లో వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, పలువురు వివిధ శాఖల అధికారులు మరియు వడ్డెర్ల సంఘం నాయకులు కృష్ణమూర్తి, సంపంగి గోవర్ధన్, చక్ర ఫణి తిరూప తెంద్ర , జేవి రమణ, జయచంద్ర, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీపై ఓ రేంజ్‌లో ఫైర్ అయిన షర్మిల



విజయవాడ, జనవరి 11: బీజేపీపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విరుచుకుపడ్డారు. దర్యాప్తు సంస్థలను బీజేపీ గుప్పిట్లో పెట్టుకుంటోందని ఆరోపించారు. అలాగే దేశంలో కాషాయమయం చేసేలే కుట్రలు చేస్తోందని.. చర్చిలు, మసీదులపై దాడులు చేయడం బీజేపీకి అలవాటుగా మారోయిందని మండిపడ్డారు. బీజేపీ దళితులంటే చిన్నచూపన్నారు. రాజ్యాంగ నిర్మత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కమలంపార్టీ అవమాన పాలు చేసిందని విమర్శించారు. శనివారం షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. మతం, కులం పేరుతో బీజేపీ దేశంలో రాజకీయాలు చేస్తుందని వ్యాఖ్యలు చేశారు. సీబీఐ, ఈడీ వంటి అన్ని ప్రభుత్వ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నారని.. ఆ వ్యవస్థలను వారి స్వార్థం కోసం దుర్వినియోగం చేస్తున్నారని దుయ్యబట్టారు. దేశం మొత్తాన్ని కాషాయ మయం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. ఫాదర్ ఆఫ్ ది నేషన్ మహాత్మాగాంధీని బీజేపీ విలన్‌గా చిత్రీకరించిందని తెలిపారు. ఆయన్ను చంపిన వారిని హీరోగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అహింసా మార్గానికి భిన్నంగా హింసా మార్గం వైపు బీజేపీ పాలన సాగుతుందన్నారు. చర్చిలు, మసీదులపై దాడులు చేయడం బీజేపీకి అలవాటుగా మారిందని అన్నారు. అంబేద్కర్‌ను కూడా వదలకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. సమాజంలో జస్టీస్, సమానత్వం ఉందంటే అంబేద్కర్ రాజ్యాంగం కారణమని చెప్పుకొచ్చారు. ఆయన్ను కూడా పార్లమెంటులో ఎంత హేళన చేశారో చూశామన్నారు. దళితులు అంటేనే చిన్న చూపు బీజేపీకి అని విమర్శించారు. కుల గణన విషయంలో కూడా బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయాలనే కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తెలిపారు. ఏపీలో బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అనేది తేలిపోయిందన్నారు. బీజేపీ రాష్ట్రానికి ఎంత అన్యాయం చేసినా వీరి ముగ్గురు మాట్లాడరన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన బీజేపీ క్షమాపణ చెప్పాల్సిందే అని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

**తిరుపతి తొక్కిసలాట ఘటనపై..**

తిరుపతిలో తొక్కిసలాటకు ప్రభుత్వం వైఫల్యం కారణమని వైఎస్ షర్మిల ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించి విచారణ కోరిందన్నారు. ఉన్నతస్థాయి విచారణ చేసి బాధ్యులు అయిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. లడ్డూ వివాదం తరహాలో ఈ ఘటనపై కూడా చంద్రబాబు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. భద్రతాపరమైన లోపాల వల్లే ఈ తొక్కిసలాట జరిగిందనేది వాస్తవమన్నారు. అంతమంది వచ్చిన సమయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సిందని.. ఈ ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ తరపున సంతాపం తెలియ చేస్తున్నామని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

## కాగజ్‌నగర్‌లో ట్రా'ఫికర్'

**-మార్కెట్‌లో ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్**

**-రోడ్లపైనే అమ్మకాలు**

**-కాలినడక కూడా కష్టంగా ప్రజలు**




కాగజ్‌నగర్, : కాగజ్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ప్రధాన మార్కెట్‌లో వీధివ్యాపారులు, పండ్లవ్యాపారం చేసే వారు రోడ్లపైనే అమ్మకాలు చేయటం, దుకాణాల వద్ద వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో కాగజ్‌నగర్ మార్కెట్‌లో నడవటం కూడా కష్టతరంగా మారుతోంది. పండుగల సమయంలో మరింత ఇబ్బంది పడాల్సి వస్తోంది. అధికారులు ఈ విషయంలో చర్యలు చేపట్టక పోవటంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది. కాగజ్‌నగర్‌కు చెందిన 30వార్డుల ప్రజలు వివిధ అవసరాల కోసం మెయిన్ మార్కెట్‌కు వస్తుంటారు. మెయిన్ మార్కెట్ రద్దీగా ఉంటోంది. రాజీవ్‌గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఈ రద్దీగా ఉంటుంది. ఇందిరా మార్కెట్‌లో నిత్యం భారీ వాహనాల్లో వచ్చిన వివిధ కూరగాయాలను అన్‌లోడ్ చేస్తుంటారు. దీంతో ఈ మార్కెట్‌లో కాలినడకన వెళ్లడం కూడా కష్టంగా మారుతోంది. పట్టణ ప్రధానరోడ్లు వెడల్పు కాలేదు. గతంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేసే సమయంలో రోడ్ల వెడల్పు కార్యక్రమం శ్రీకారం చుట్టినప్పటికీ రాజకీయ ఒత్తిడిల వల్ల ఈ ప్రక్రియకు బ్రేక్‌పడింది. ప్రస్తుతం రైల్వేఓవర్ బ్రిడ్జి కింది భాగానికి ఆటోలు వెళ్లాలంటే కూడా కష్టంగా ఉంది. ఈ మార్గంలోనే పేరొందిన ఆసుపత్రులున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారు దారి మళ్లించి వేరేమార్గాన ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక రాజీవ్‌గాంధీ చౌరస్తా నుంచి ఎన్టీఆర్‌చౌరస్తా వరకు నిత్యం ఎస్పీఎంకు సంబంధించిన లోడ్‌లారీలు వస్తుంటాయి. వీటితోపాటు ఉదయం పూట వివిధ పాఠశాలలకు చెందిన బస్సులు, ఆటోల్లో పిల్లలను తీసుకెళుతుంటారు. ఫాతీమా కాన్వెంటు పాఠశాల సమీపంలో ఉదయం, సాయంత్రం పది నిమిషాలపాటు ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఈ సమస్య ప్రతినిత్యం ఉంటుండగా పండుగ సమయాల్లో చెప్పనలవి కాదు. ఆయా సందర్భాల్లో అధికారులు కనీసం ఇటు వైపు చూడకపోవటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం లోడ్ లారీలు, ఇతర వాహనాలు పాఠశాలల సమయంలో ఫాతిమాకాన్వెంటు రోడ్డు, తదితర పాఠశాల ఎదుట గల రోడ్డుపైనే నిలిపేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. కేవలం ఆటోలు, ద్విచక్రవాహనాలను అనుమతిస్తే ట్రాఫిక్ సమస్య ఉండదని పేర్కొంటున్నారు.

**మాస్టర్ ప్లాన్ అమలు చేస్తే..**

కాగజ్‌నగర్ మున్సిపాల్టీకి మాస్టర్‌ప్లాన్ అమలు చేస్తే ట్రాఫిక్ సమస్య క్లియర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎన్టీఆర్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు చేపడితే సమస్యలు తీరుతాయని ప్రజలు పేర్కొంటున్నారు. మాస్టార్‌ప్లాన్‌లో వార్డుల్లో కూడా గల్లీల వెడల్పు చేయాలనే నిర్ణయం ఉంది. దీంతో గల్లీల్లో కూడా వాహనాలు వెళ్లేందుకు వీలు ఉంటుంది. అధికారులు వెంటనే స్పందించి మాస్టర్‌ప్లాన్ అమలు చేస్తే బాగుటుందని ఆయా కాలనీవాసులు పేర్కొంటున్నారు.

**పండుగ పూట ఇబ్బందులు..**

**-సిద్దం శ్రీనివాస్, కాగజ్‌నగర్**

కాగజ్‌నగర్ పట్టణంలో మెయిన్ మార్కెట్‌లో పండుగపూట వివిధ వస్తువులు కొనుగోలు చేద్దామనుకునే ప్రజల కష్టాలు అంతా ఇంతా కాదు. ట్రాఫిక్ నిలిచిపోతుండడంతో కనీసం కాలినడకన కూడా వెళ్లలేని పరిస్థితి వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపితే బాగుంటుంది. సంక్రాంతి పండుగకు పట్టణాల నుంచి ప్రజలు వస్తుంటారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తే బాగుంటుంది.

**ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం..**

**-రాజేంద్ర ప్రసాద్, సీఐ, కాగజ్‌నగర్**

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. రోడ్డుపై వాహనాలు నిలుపరాదని సంబంధిత దుకాణాల యాజమానులకు ముందస్తుగానే హెచ్చరిస్తున్నాం. వాహనదారులు రోడ్డుపై నిలిపితే ఫైన్‌వేస్తున్నాం. ప్రధానరోడ్లపై ట్రాఫిక్‌లేకుండా పక్కాగా చర్యలు తీసుకుంటున్నాం.

## సిద్దిపేట జిల్లాలో వైష్ణవాలయాలు కిటకిట...

భద్రాద్రి కొత్తగూడెం: వైకుంఠ ఏకాదశి ) సందర్భంగా శుకరవారం భద్రాద్రి లో ఘనంగా ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్తర ద్వారంలో శ్రీ మహా విష్ణువు రూపంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఉత్తర ద్వార దర్శనం వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఉత్తర ద్వార దర్శనంకు భక్తులు పోటెత్తారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ పరిసరాలు సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. కరకట్ట, రామాలయ పరిసర ప్రాంతాలు, సూపర్‌బజారు సెంటర్, బ్రిడ్జి పాయింట్‌లో భక్తులకు స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. గోదావరి తీరంలో హంసవాహనాన్ని సిద్ధం చేస్తున్నారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా శ్రీ రామచంద్రస్వామి రోజుకో అలంకారంలో బక్తులకు దర్శనమిస్తారు.

**యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి..**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శుక్రవారం తెల్లవారుజాము 5.28 గంటల నుంచి గరుడ వాహనం పై లక్ష్మీనరసింహుడు భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉత్తర ద్వార దర్శనంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి క్యూలైన్లలో నిలుచున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లాలో వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పవిత్ర ఏకాదశి నాడు స్వామివారి దర్శనం చేసుకుంటే పుణ్యప్రదం అని భక్తుల భావన. సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైకుంఠద్వార దర్శనం ప్రారంభమైంది. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠ నాథున్ని దర్శనం చేసుకుంటున్నారు.

నల్గొండలో ముస్తాబైన ఆలయాలు..

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవ, పలు దేవాలయాలు ముస్తాబయ్యాయి. ఉత్తర దర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. భక్తులు తెల్లవారుజామునుంచే ఆలయాల్లో క్యూలైన్లలో నిలుచుని స్వామివారిని దర్శించుకుంటున్నారు.

సంగారెడ్డి జిల్లాలో...

ముక్కోటి ఏకాదశి సందర్భంగా సంగారెడ్డిలోని వైకుంఠపురంలో శ్రీ మహాలక్ష్మి గోధాసమేత విరాట్ వెంకటేశ్వర ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూలైన్లలో నిలుచున్నారు.

# మొదలైంది సంక్రాంతి సందడి

## చౌటుప్పల్ పట్టణంలో విజయవాడ వైపు వాహనాల రద్దీ



ఉమ్మడి జిల్లాలో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. రేపటి నుంచి పాఠశాలలకు సెలవులు ఉండటంతో విద్యార్థులు ఇంటిముఖం పట్టారు. దీంతో అటు బస్టాండ్లలో, హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఉమ్మడి జిల్లాకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి చెందిన వారు స్వస్థలాలకు చేరుతుండటంతో జాతీయ రహదారులపై రద్దీ మొదలైంది.

### జాతీయ రహదారులపై రద్దీ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద మొదలయ్యే హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి(65) నల్లగొండ జిల్లా మీదుగా సూర్యాపేట జిల్లా లోని కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద ముగుస్తుంది. సుమారు 151 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారి గుండానే ఉమ్మడి జిల్లాకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి చెందిన వారూ ప్రయాణిస్తుండటంతో రద్దీ మొదలైంది. శుక్రవారం ఉదయం అంతంత మాత్రంగా ఉన్న వాహనాల రాక, సాయంత్రానికి ఊపందుకుంది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద రోజు వారీగా 35వేల వాహనాల వరకు రాకపోకలు సాగిస్తుండగా శుక్రవారం అదనంగా 8000 వాహనాలు అదనంగా రాకపోకలు సాగించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద సాధారణ రోజుల్లో 12వేల నుంచి 13వేల వహనాలు ప్రయాణిస్తుండగా శుక్రవారం ఇరువైపులా 18వేల వాహనాల వాహనాలు వెళ్లాయి. ట్రాఫిక్ నిలిచిపోకుండా నార్కట్‌పల్లిఅద్దంకి హైవేపై మాడ్గులపల్లి వద్ద పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.

### పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు

పాఠశాలలకు పండుగ సెలవులు ఉండటంతో శుక్రవారం పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి వైభవనాన్ని ప్రతిబింబించేలా రంగ వల్లుల పోటీలు, పతంగుల ఎగిరివేత, గంగిరెద్దుల విన్యాసాలు, పిండివంటలు, చిన్నారులకు భోగిపండ్లు, ఇతరత్రా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులు ఆనందంగా గడిపారు. విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలు పండుగను తలపించాయి.

### బస్టాండ్లలో సందడి

స్వగ్రామాలకు చేరుతున్న విద్యార్థులు, ప్రజలతో బస్టాండ్లు కిక్కిరిసాయి. ముఖ్యంగా భువనగిరి పట్టణంతో పాటు నల్లగొండ, సూర్యాపేట బస్టాండ్లలో సందడి కనిపించింది. బస్సుల్లో సీట్ల కోసం పోటీపడ్డారు. ప్రతీ బస్సు ప్రయాణికులతో నిండుగా వెళ్లింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు బస్టాండ్లలో రద్దీ కనిపించింది. తొందరగా ఇంటికి వెళ్లే ఉత్సాహంతో బస్సు ఎక్కేందుకు కుస్తీలు పడ్డారు.

# జర్నలిస్టు రాజ్‌కుమార్‌పై పెట్టిన అక్రమ కేసును విత్‌డ్రా చేసుకోవాలి: మాజీ మంత్రి ఎర్రబెల్లి డిమాండ్




జనగామ: సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అక్రమ అరెస్టు చేసిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం అయిన కొడంగల్ లోని లగచర్లలో అమాయక గిరిజన రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డిది మొదటి నుంచి కక్షసాధింపు ధోరణి అని విమర్శించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దుర్మార్గమైన పాలన చూడలేదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొండాపురంకు చెందిన కాంగ్రెస్ గిరిజన నాయకుడు శ్రీనివాసు తన భార్య కాపురానికి రావడం లేదంటూ పీఎస్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పీఎస్ లో అక్రమంగా కొట్టించడంతో తాను ఒంటిపై పెట్రోల్ పోసుకున్నట్లు డెత్ స్టేట్మెంట్ ఇచ్చినా కూడా ఇంతవరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తొర్రూరుకు చెందిన ఓ గిరిజన యువకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసి ఇటీవల ప్రభుత్వ నుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు ఆ యువకుడిని రెండు రోజులపాటు పీఎస్ లో పెట్టి కొట్టించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్టు రాజ్ కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో అనుకూలంగా పనిచేసిన వ్యక్తి. ప్రస్తుతం అతను ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తన ఛానల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ధోరణిలో ఆ జర్నలిస్టుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. రాజ్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును విత్ డ్రా చేసుకొని వెంటనే అతడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులపై అక్రమ కేసులు పెట్టి పోలీసుల చేత కొట్టిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని రైతులు, మహిళలు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల అభిప్రాయాన్ని మీడియా ద్వారా ప్రశ్నిస్తున్న జర్నలిస్టులను ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు.

# సంక్రాంతి పండుగను ఏ రాష్ట్రాల్లో ఎలా పిలుస్తారంటే..

కొత్త ఏడాదిలో మకర సంక్రాంతి పండుగ సమయం రానే వచ్చింది. హిందూ మతంలో ఈ పండుగకు చాలా ప్రత్యేకత ఉంది. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన తర్వాత మకర సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. పంచాంగం ప్రకారం ఈసారి సూర్యుడు జనవరి 14న ఉదయం 9:03 గంటలకు మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. కాబట్టి ఈ రోజున మకర సంక్రాంతి జరుపుకుంటారు. ఈ రోజున ప్రజలు పవిత్ర నదులలో స్నానం చేస్తారు. దానం చేయడంతోపాటు అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇలా చేయడం వల్ల పుణ్య ఫలితాలు లభిస్తాయని ప్రజలు భావిస్తారు. అయితే ఈ పండుగను దేశంలోని పలు రాష్ట్రాల్లో పలు విధాలుగా జరుపుకుంటారు. దీంతోపాటు అనేక ప్రాంతాల్లో అనేక విధాలుగా పిలుస్తుంటారు. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సంక్రాంతిని "మకర సంక్రాంతి" అని పిలుస్తారు. ఈ పండుగ మూడు రోజులపాటు జరుపుకుంటారు. భోగి (ముందు రోజు): ఈ రోజు ఇళ్లను శుభ్రం చేసుకుని పాత వస్తువులను కాల్చుతారు. ఆ తర్వాత ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి పండుగను ప్రారంభిస్తారు. సంక్రాంతి (ప్రధాన రోజు): మకర సంక్రాంతి రోజు పండుగ ప్రధానంగా వేడుకగా జరుపుతారు. ఈ రోజు పలు రకాల వంటకాలు, స్వీట్‌లు తయారుచేసి, పల్లెలో కొత్త పంటల పండుగ జరుపుకుంటారు కానుమా (మూడో రోజు): ఈ రోజు కొత్త పంట నుంచి వచ్చిన కొంత భాగాన్ని ప్రసాదించడం ఒక ముఖ్యమైన పద్ధతిగా భావిస్తారు.

తమిళనాడుజి

ఉత్తర భారతదేశం లాగే, దక్షిణ భారతదేశంలో కూడా మకర సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. దక్షిణ భారతదేశంలో దీనికి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. తమిళనాడులో మకర సంక్రాంతిని పొంగల్‌గా జరుపుకుంటారు. పొంగల్ పండుగ నాలుగు రోజులు ఉంటుంది. పొంగల్ సమయంలో రైతులు తమ ఎద్దులను అలంకరించి పూజిస్తారు. దీంతో పాటు పొంగల్ రోజు వ్యవసాయానికి సంబంధించిన ఇతర విషయాలను పూజిస్తారు. ఈ పండుగను వ్యవసాయ ఉత్పాదకత, శ్రేయస్సుకు చిహ్నంగా భావిస్తారు.

కేరళ, కర్ణాటక

కేరళలో మకర సంక్రాంతి పేరు మకరవిళక్కు. ఈ రోజున శబరిమల ఆలయం దగ్గర ఆకాశంలో మకర జ్యోతి కనిపిస్తుంది. ప్రజలు దానిని సందర్శిస్తారు. కర్ణాటకలో ఈ పండుగను ఎల్లు బిరోధు అని పిలుస్తారు. ఈ రోజున మహిళలు కనీసం 10 కుటుంబాలతో చెరకు, నువ్వులు, బెల్లం, కొబ్బరితో చేసిన వస్తువులను మార్పిడి చేసుకుంటారు.

పంజాబ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్

పంజాబ్‌లో మకర సంక్రాంతిని మాఘిగా జరుపుకుంటారు. మాఘి నాడు శ్రీ ముక్తసర్ సాహిబ్‌లో ఒక ఉత్సవం జరుగుతుంది. ఇక్కడ ప్రజలు ఈ రోజున నృత్యం చేసి ఆడి, పాడతారు. ఈ రోజున కిచిడి, బెల్లం, ఖీర్

# ఉపాధ్యాయుల స్థానానికి మల్క కొమురయ్య

- కాంగ్రెస్‌లో ఇంకా తర్జన భర్జన

- బీఆర్ఎస్ అభ్యర్థి ఉంటారో లేదో తెలియని పరిస్థితి




ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో బీజేపీ దూకుడుగా వ్యవహరిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపిక విషయంలో ఇంకా తర్జన భర్జన పడుతుంటే, బీఆర్ఎస్ అభ్యర్థిని నిలుపుతుందో, లేదోననే అనుమానం ఆ పార్టీ వర్గాల్లోనే వ్యక్తమవుతున్నది. రాష్ట్రంలో సానుకూలంగా ఉన్న వాతావరణాన్ని వినియోగించుకొని ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవాలని కమలనాథులు ఉవ్విళ్లూరుతున్నారు. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ నాయకత్వం అభ్యర్థులను ప్రకటించింది. కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి సి అంజిరెడ్డిని ఉపాధ్యాయుల స్థానానికి మల్క కొమురయ్యను అభ్యర్థులుగా ప్రకటిస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

### - ఫలించని బీజేపీ సీనియర్ నేతల ప్రయత్నాలు

పట్టభద్రుల స్థానానికి జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, కిసాన్ మోర్చా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని సుగుణాకర్‌రావు గడిచిన నాలుగు నెలలుగా ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఒక వైపు ఓటర్లను నమోదు చేపిస్తూ తమకు అనుకూలంగా ప్రచారం నిర్వహిస్తూ వస్తున్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉన్న పార్టీ నేతలు ఆర్ఎస్ఎస్ ప్రముఖులను కలిసి తాము ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తితో ఉన్నామని అవకాశం కల్పించాలని కోరారు. అయితే చివరకు వారి ఆశలను వమ్ము చేస్తూ పార్టీ నాయకత్వం అంజిరెడ్డికి, మల్క కొమురయ్యకు అవకాశం కల్పించింది. మెదక్ జిల్లా రామచంద్రాపురంకు చెందిన సి అంజిరెడ్డి భార్య గోదావరి ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. అంజిరెడ్డి గత రెండు దశాబ్దాలుగా ఎస్ఆర్ ట్రస్టును స్థాపించి గ్రామీణ ప్రాంతా లలోని పేదలకు తాగునీటి సౌకర్యాలు, విద్యావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా బందంపల్లికి చెందిన మల్క కొమురయ్య హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులుగా ఉన్నారు. గత సంవత్సరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థిత్వం కోసం తీవ్రంగా ప్రయత్నించారు. అప్పుడు ఈటెల రాజేందర్‌కు అవకాశం దక్కగా మళ్లీ ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి సారించారు. ఈయన పెద్దపల్లి, నిర్మల్, హైదరాబాద్‌లో పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ స్థాపించి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పార్టీ నాయకత్వం వీరిద్దరి అభ్యర్థిత్వాలను ప్రకటించగానే టికెట్ కోసం ప్రయత్నించిన సుగుణాకర్‌రావు, గుజ్జుల రామకృష్ణారెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. గత 45 సంవత్సరాలుగా ఎన్నో కష్టాలకోర్చి పార్టీకోసం పనిచేసిన తనలాంటి వాళ్లను విస్మరించి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో మాదిరిగానే, ఎమ్మెల్సీ సీట్లను కూడా కేటాయించడం బాధాకరమని సుగుణాకర్‌రావు అసంతృప్తిని వెలుబుచ్చారు. నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఈ రెండు స్థానాల్లో పార్టీ అవకాశాలను కాలదన్నుకోవడమేనని గుజ్జు రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించడం పార్టీ వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల స్థానంలో 3,89,729 మంది ఓటర్లు ఉండగా ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 82,190 మంది ఓటర్లు ఉన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల సిరిసిల్ల జిల్లాలలో 1,76,309 ఓట్లు ఉన్నాయి. ఇవి మొత్తం ఓట్లలో 45 శాతం కావడం గమనార్హం. ఇదే విషయాన్ని పార్టీ నాయకులు ప్రస్తావిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారికి పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తే గెలిచేందుకు ఎక్కువ ఛాన్స్ ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

### - కాంగ్రెస్‌లో తర్జన బర్జన

మార్చి మొదటి పక్షంలో జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను ప్రకటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ మీనమేషాలు లెక్కిస్తున్నదనే అభిప్రాయం ఆ పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ వి నరేందర్‌రెడ్డి, ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఉద్యోగానికి రాజీనామా చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ హరికృష్ణ నియోజకవర్గ పరిధిలో గడిచిన మూడు నెలలుగా ఓటర్ల నమోదు చేపట్టి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తు వస్తున్నారు. అయితే పార్టీ నాయకత్వం ఎవరివైపు మొగ్గు చూపుతుందన్నది ఇంకా స్పష్టం కావడం లేదు. పీసీసీ స్థాయిలో పలు మార్లు చర్చలు జరిగినా రెండు రోజుల క్రితమే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్రానికి వచ్చి రాష్ట్ర బాధ్యులతో చర్చించిన ఇంకా అభ్యర్థి పేర్లను ప్రకటించలేదు. బీజేపీ అభ్యర్థులను ప్రకటించడంతో ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం వెలువడవచ్చని అనుకుంటున్నారు.

### - బీఆర్ఎస్‌లో స్తబ్ధత

ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్‌లో స్తబ్ధత కనిపిస్తోంది. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, ఐఎంఏ నాయకుడు డాక్టర్ బీఎన్‌రావు, కాంగ్రెస్, బీజేపీ ఆశావాహులకు ?ధీటుగా నియోజక వర్గ పరిధిలో సభ్యత్వ నమోదు, ప్రచారం చేపడుతూ వస్తున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ పరంగా ఏ రకమైన సన్నాహాలు జరగడం లేదు. దీంతో అసలు ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను పోటీలో నిలుపుతుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. అయితే పార్టీ నిర్ణయం ఎలా ఉన్నా కాంగ్రెస్ ఆశావహులుగా ఉన్న నరేందర్‌రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, బీఆర్ఎస్ ఆశావహులు రవీందర్‌సింగ్, బీఎన్‌రావు ఇండిపెండెంట్‌లుగానైనా పోటీలో ఉంటారని ప్రచారం జరుగుతున్నది. బీజేపీలో అవకాశం దక్కని నేతలు పార్టీ నిర్ణయాన్ని శిరసావహిస్తారా లేక తిరుగు బాటు అభ్యర్థులుగా పోటీలో ఉంటారా అన్నది తేలాల్సి ఉన్నది.

# ఆరోగ్యశ్రీ సేవలు బంద్

- నిలిపివేసిన ప్రైవేట్ ఆసుపత్రులు

- ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడమే కారణం

- ఏడాదిగా నిలిచిన బకాయిల చెల్లింపు

- జిల్లాలో 29 నెట్‌వర్క్ ఆసుపత్రులు




జగిత్యాల, : జిల్లాలోని ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయాయి. కోట్లాది రూపాయాల ఆరోగ్య శ్రీ బిల్లులను ప్రభుత్వం పెండింగ్ పెట్టడంతో సేవలను ఆపివేసేందుకు తెలంగాణ రాష్ట్ర నెట్ వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. దీంతో వైద్యులు శుక్రవారం నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేశారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, దర్మపురి పట్టణాల్లో పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందించే అవకాశం ప్రభుత్వం కల్పించింది. అయితే కోట్లాది రూపాయాల బిల్లులు ఆసుపత్రులకు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమకు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి సుమారు కోటి రూపాయలకుపైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. మిగిలిన ఆసుపత్రులకు కూడా కోట్ల రూపాయాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశారు.

### జిల్లాలో ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులివే..

జిల్లా వ్యాప్తంగా 29 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులున్నాయి. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రులు మినహా ఏడు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని గీతా ఆర్థోపెడిక్ అండ్ మెటర్నిటీ నర్సింగ్ హోమ్, అమృత త్రినేత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, పావని కంటి ఆసుపత్రి, ఓం సాయిరాం హాస్పిటల్, మెట్‌పల్లిలోని తిరుమల నర్సింగ్ హోమ్, సాయి సంజీవని హాస్పిటల్, కోరుట్ల పట్టణంలోని శివసాయి హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారు. సమ్మె కారణంగా సంబంధిత ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేశారు.


### ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా...

ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), జర్నలిస్టు హెల్త్ స్కీమ్ (జేహెచ్ఎస్), ఆరోగ్యశ్రీ బకాయిల చెల్లింపు జరగకపోవడంతో ఆసుపత్రుల నిర్వాహకులు నిరసనకు దిగారు. తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ (తానా) పలు పర్యాయాలు ఆరోగ్యశ్రీ సీఈవో దృష్టికి సమస్యను తీసుకవెళ్లినప్పటికీ పరిష్కారం కావడం లేదని అసోసియేషన్ సభ్యులు అంటున్నారు. పెండింగ్ బకాయిల వల్ల ఆసుపత్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని సంబంధిత వర్గాలు అంటున్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించే పరిస్థితి లేదని తేల్చి చెబుతున్నారు.

### జిల్లాలో రూ. 6 కోట్లకు పైగా బకాయిలు..

జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు రూ. 6 కోట్లకు పైగానే ఉన్నాయని అంటున్నారు. గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో సుమారు తొమ్మిది నెలల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయంటున్నారు. అదే విధంగా ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు హయాంలోనూ సుమారు ఏడాది కాలంగా బిల్లుల చెల్లింపులు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయని అంటున్నారు. జగిత్యాల జిల్లాలో సుమారు రూ. ఆరు కోట్ల వరకు ఆరోగ్యశ్రీ బిల్లుల బకాయిలున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. నెట్‌వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ శుక్రవారం నుంచి సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా రాష్ట్రవ్యాప్తంగా గల ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు సుమారు రూ. 100 కోట్లు బిల్లులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ఆసుపత్రికి సుమారు పది శాతం బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయని సంబంధిత అధికార వర్గాలు అంటున్నప్పటికీ, హైద్రాబాద్‌లో గల పెద్దపెద్ద కార్పోరేట్ ఆసుపత్రులకు మాత్రమే అధికశాతం బిల్లులు చెల్లింపులు జరిపారని, జగిత్యాల జిల్లాలోని ఆసుపత్రు లకు ఆరు, ఏడు శాతానికి మించి చెల్లింపులు జరగలేద న్న అభిప్రాయాలను సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# జనవరి 26 నుంచైనా కొత్త రేషన్‌కార్డులు ఇస్తారా.. ఇవ్వరా.. అయోమయంలో లబ్ధిదారులు




కొత్త రేషన్ కార్డుల కోసం రాష్ట్ర ప్రజల ఎదురుచూపులు తప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ విషయంలో ఇదుగో వచ్చే.. అదిగో వచ్చే అంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రకటనలు చేయడంతో లబ్ధిదారులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. కానీ ఏడాదిగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రేషన్‌కార్డులు లబ్ధిదారులకు అందని ద్రాక్షలా మారాయని చెప్పవచ్చు. ప్రజా పాలన దరఖాస్తులు తీసుకొని ఏడాది గడిచింది. అయినా కొత్త రేషన్‌కార్డుల జారీ గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదు. దీంతో ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నిరాశే మిగులుతోంది. రాష్ట్రంలో 89.97 లక్షల తెల్లరేషన్‌కార్డులు, 2.81కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలన పేరుతో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరి ంచింది. కొత్తరేషన్‌కార్డుల కోసం 10 లక్షల దరఖాస్తులు, కార్డుల్లో మార్పుల కోసం 11.33 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రజాపాలన దరఖాస్తులకు ముందు రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారు చాలామంది ఉన్నారు. చాలా ఏండ్లుగా కొత్త రేషన్ కార్డులు రాకపోవడంతో దరఖాస్తుదారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డుల జారీపై ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చాలా రోజులుగా ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల హుస్నాబాద్‌లో ప్రకటించారు. తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఇదే ప్రకటన చేశారు. దీంతో ఈసారైనా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కానీ మంత్రి చెప్పిన సమయం సమీపిస్తున్నా కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గదర్శకాలు, సర్వేలు కానీ ఇప్పటి వరకు మొదలు కాలేదు. సర్కారు విధివిధానాలు, కొత్త రేషన్‌కార్డుల జారీపై స్పష్టమైన ప్రకటన జారీ చేయక పోవడంతో వీరంతా అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి అర్హతలు, విధివిధానాల రూపకల్పనకు ముగ్గురు మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోనే ఒక సబ్ కమిటీని కూడా నియమించారు. ఈ కమిటీలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చైర్మన్‌గా ఉండగా.. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. విధివిధానాలు రూపొందిస్తామంటూ కమిటీ పలుసార్లు భేటీ కూడా అయ్యింది. కానీ ప్రభుత్వానికి ఇప్పటికీ నివేదిక ఇవ్వలేదు. ఈ కమిటీ నివేదిక ఇచ్చేదెప్పుడు..? కొత్త కార్డులు జారీ చేసేదెప్పుడు అని ప్రజల్లో ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దీనికితోడు జనవరి 26నుంచి ఇస్తారని కొందరు, మార్చి తరువాతనే ఇస్తారని మరికొందరు మంత్రులు ప్రకటనలు ఇస్తుండడం, రేషన్‌కార్డుల జారీ ప్రక్రియకు కనీసం అంకురార్పణ చేయకపోవడంతో చాలామంది నిరాశకు గురవుతున్నారు. దీంతో రేషన్‌కార్డుల పంపిణీపై నీలినీడలు అలుముకుంటున్నాయి. కేవలం ప్రకటనలతో మభ్యపెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# అభివృద్ధి వైపు ఏపీ అడుగులు

నెల్లూరు, జనవరి 1: "2024 గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుదాం.. నూతన సంవత్సరానికి స్వాగతం" అని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలోని తల్పగిరి రంగనాథుడుని మంత్రి ఆనం దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రాన్ని పురోగతి వైపు నడిపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం కష్టపడుతున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు పడుతున్నాయన్నారు. వ్యవసాయపరంగా, పారిశ్రామికంగా అభివృద్ధి సాధిద్దామని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని... స్వయం సమృద్ధి సాధించడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళికతో పని చేస్తోందని వెల్లడించారు. ఆర్థికంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. యువత నూతన పరిశ్రమలు పెట్టడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో పోలవరం పూర్తి చేసుకుంటామని.. జలహారం.. సాగరమాల పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలని ప్రజలు పూజలు చేయాలని కోరారు. నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం రామాయపట్నం సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు.. రామాయపట్నం పోర్టు వద్ద బీపీసీఎల్ ప్రాజెక్ట్‌తో అభివృద్ధి చెందబోతుందన్నారు. దగదర్తి ఏయిర్ పోర్టును పూర్తి చేసుకుంటామని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

ఈ ఏడాది సెలవులు ఎప్పుడెప్పుడంటే.. ఆ నెలలో ఉద్యోగస్తులకు బంపర్ బొనంజా

దుర్గమ్మ సేవలో సీఎం

మరోవైపు విజయవాడ కనకదుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీఎంకు ఘన స్వాగతం పలికి.. అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు సీఎం చంద్రబాబు. ఏపీ ప్రజలు, రాష్ట్రం అభివృద్ధి చెందేలా దుర్గమ్మ చల్లని చూపు మనకి ఉందన్నారు. అందరికీ ఆదాయం పెరిగి, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అందరికీ శుభం జరుగాలని, మంచి జరగాలని దుర్గమ్మను ప్రార్థించానన్నారు. తెలుగు వారికి మంచి జరగేలా అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తు మన తెలుగు వాళ్లదే, త్వరలోనే మరింత మంచిని చూస్తారు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అలాగే ముఖ్యమంత్రికి టీటీడీ అర్చకులు వేద ఆశీర్వాదాలు అందజేశారు. అలాగే స్వామి వారి ఫోటో, క్యాలెండర్, డైరిని సీఎంకు టీటీడీ ఈవో అందజేశారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710